# ప్రభువు కొరకు సమయాన్ని లెక్కించేలా చేయడం

"దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి" అని పౌలు వ్రాశాడు (ఎఫెసీ. 5:15-16). "సమయాన్ని సద్వినియోగం చేసికొనడం" అంటే జాగరూకతతో లేక జ్ఞానంగా బ్రతకడంతో సంబంధించింది, మరియు అందులో "నైపుణ్యంగా" అనేది గుప్తమైయుంది. సంఘ నాయకులు వారి సమయాన్ని ఎందుకు పోనియ్యకుండ ఉండాలి?

మొదటిగా, నాయకులు సమయాన్ని సద్వినియోగం చేసికోవాలి, ఎందుకంటే, "దినములు చెడ్డవి గనుక" ఒక వైపు దుష్టత్వం సింహాసనం ఎక్కింది, ఎక్కడ చూచిన శోధన ఉంది, లోకం పాపంలో మునిగిపోయింది. ఈలాటి లోకంలో క్రైస్తవుల యొక్క ఫలభరితమైన శ్రేష్ఠమైన కార్యము అవసరమైయుంది.

రెండవది, సంఘ నాయకులు తమ సమయాన్ని జ్ఞానయుక్తంగా ఉపయోగించుకొంటారు, ఎందుకంటే, ప్రభువైన యేసు తన సమయాన్ని సద్వినియోగం చేసికొన్నారు, అలాగే తన అనుచరులు కూడా చేసికోవాలని ఆయన కోరారు. "పగలున్నంతవరకు నన్ను పంపినవాని క్రియలు మనము చేయుచుండవలెను; రాత్రి వచ్చుచున్నది, అప్పుడెవడును పనిచేయలేడు" అని ఆయన అన్నారు (యోహాను 9:4). సమయాన్ని గూర్చి తన కున్న భావనను బట్టి ఒకసారి ఆయన యిలా అన్నారు, "నా సమయమింకను రాలేదు" (యోహాను 2:4b; 7:6ను కూడా చూడు). మరోసారి ఆయన యిలా ప్రకటించారు, "నా కాలము సమీపమైయున్నది" (మత్తయి 26:18a). ఆయన తన శిష్యులతో యిలా అన్నారు "ఇంక నాలుగు నెలలైన తరువాత కోతకాలము వచ్చునని మీరు చెప్పుదురు కదా? ఇదిగో మీకన్నులెత్తి పొలములను చూడుడి; అవి ఇప్పుడే తెల్లబారి కోతకు వచ్చియున్నవని మీతో చెప్పుచున్నాను" (యోహాను 4:35). క్రొత్త నిబంధనలో, మేలు చేయడానికి సమయం యిప్పుడేయని సూచింపబడింది: "ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము, ఇదిగో ఇదే రక్షణ దినము" (2 కొరింథీ. 6:2b; రోమా 13:11 మరియు హెబ్రీ. 3:13లను చూడు).

మూడవది, సమయం పరిమితిగా లభ్యమయ్యేది గనుక సాధ్యమైనంత శ్రేష్ఠమైన విధానంలో

నాయకులు సమయాన్ని ఉపయోగించవలసినవారై యుంటారు. మనకున్న దంతా నేడే. నిన్న గడిచిపోయింది, రేపు రాకపోవచ్చు. నేడే మనం పూర్ణంగా బ్రతుకవలసియుంటుంది (మత్తయి 6:34). జీవితం అల్పమయ్యింది (యోబు 7:6; 14:1; కీర్తన. 89:47), భవిష్యత్తు ఎవనికీ గ్యారంటీలేదు. "రేపేమీ సంభవించునో మీకు తెలియదు. మీ జీవ మేపాటిది? మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటి వారే" యని యాకోబు అన్నాడు (యాకోబు 4:14).

నాల్గవది, నాయకులు సమయాన్ని ఫలభరితంగా ఉపయోగించాలి ఎందువలనంటే, వారి సమయంమీద అనేక డిమాండ్లు ఉంటాయి. జీవనాన్ని సంపాదించుకోవాలి, బిల్లులు కట్టాలి, యింటి రిపేర్లు చూచుకోవాలి, తమ కుటుంబంతో సమయాన్ని గడపాలి, వగైరాలకు సమయం కావాలి. సంఘనాయకులు సంఘ సంబంధమైన పనికి "దైనిక ఒత్తిడి ఉంటుంది" (2 కొరింథీ. 11:28లో పౌలు యొక్క బాధ్యతతో పోల్చిచూడు).

మందను కాయడానికి సంఘనాయకులకు సమయం ఎక్కడ లభిస్తుంది? వారి సమయాన్ని వారు అతిశ్రేష్ఠమైన విధానంలో ఎలా ఉపయోగించుకోగలుగుతారు? ఈ ప్రజలకు బదులివ్వ డానికి ఈ పాఠం చిత్రించబడింది – చాల తక్కువ సమయముండి చాల ఎక్కువ పని చేయవలసిన సంఘనాయకులు త్వరపడి, త్వరపడేలా సహాయపడడానికిని, అటు బైబిలు సూత్రాలను యిటు "కాలాన్ని మేనేజ్‌మెంట్" చేసే గైడ్‌లైన్సును యిస్తూ ప్రత్యేకించి వారికి సలహాలివ్వడానికిని ఈ పాఠం ఉద్దేశింపబడింది.

## బైబిలు సూత్రాలు

శ్రేష్ఠమైన లేక అత్యధికమైన మేలు కలిగేలా సమయాన్ని ఉపయోగించుకొనేలా నేర్చుకొనడానికి సంఘనాయకులు బైబిలు సూత్రాలను తమ కాలాన్ని సద్వినియోగం చేసికొనడానికి వాడుకోవచ్చు.

### గృహనిర్వాహకత్వము

మొదటి బైబిలు సూత్రము గృహనిర్వాహకత్వం. దేవుడు తనకు ప్రసాదించిన కాలవిషయంలో సంఘనాయకుడు గృహనిర్వాహకుడై యున్నాడు. శ్రేష్ఠమైన ప్రతి యీవియు, సంపూర్ణమైన ప్రతి వరము ప్రసాదించువాడు దేవుడు (యాకోబు 1:17). ప్రతివాడు దేవుని కృపవలననే బ్రతుకుతాడు "ఆయనయందు మనము జీవించుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము" (అపొ. 17:28a). దేవుడు మనకు జీవితాన్ని, సమయాన్ని కూడా ప్రసాదించాడు. "ప్రతిదినము దేవుడు నిర్మించినదే," "దానియందు మనం ఆనందించుదాం" అంటూ మన జీవితాన్ని గడుపుకోవాలి (కీర్తనలు 118:24). నిజంగా, క్రైస్తవునికి సొంతగాడు దేవుడే; అతడు తన సొత్తుకాడు (1 కొరింథీ. 6:19, 20). అతడు చేసే ప్రతిదీ తన సమయాన్ని వినియోగించే ప్రతి దినమూ – దేవుడు అనుమతించితేనే కుదురుతుంది. గనుక తన ప్లాన్లు వేసికొనేటప్పుడెల్లా, "ప్రభువు చిత్తమయితే మనము బ్రతికియుండి ఇది అది చేతుమని చెప్పుకొనవలెను" (యాకోబు 4:15b).

సమయానికి (తనకు అనుగ్రహింపబడిన జీవితానికి) గృహనిర్వాహకునివలె, గృహనిర్వాహకుని యొక్క ఈ సూత్రాలను సంఘనాయకుడు గుర్తించాలి: (1) తన వశపరచుకొనేది తనదికాదు మరొకనిది. మత్తయి 25లోని తలాంతుల ఉపమానంలో, యజమానుడు తన బానిసలైనవారికి "తన సొత్తును అప్పగించాడు" (14 వ.). ప్రతి క్రైస్తవుని యొక్క సమయము దేవునికే చెందుతుంది. (2) దానికి నిజంగా ఎవరు సొంతగాడో ఆయన కార్యాభివృద్ధి కొరకు మనిషి తనకు స్వాధీనం చేయబడిన సమయాన్ని వినియోగించాలి. యజమానునికి లాభం చేకూర్చని ఒక తలాంతువాడు ఆయనను ఆనందింపజేయలేదు (27 వ.). ఇతరులకు సహాయం చేయడానికిని, దేవుని మహిమ పరచడానికిని సంఘనాయకుడు తన సమయాన్ని వాడాలి. (3) తన గృహనిర్వాహకత్వానికి అతడు నమ్మకంగా ఉండాలి. ఎందుకంటే, తనది కానిదాన్ని అతడు ఎలా ఉపయోగించాడో లెక్క ఒప్పగించవలసినదిగా ఒక రోజున అతడు పిలువబడతాడు. ఆ ఉపమానంలో, "బహు కాలమైన తరువాత ఆ దాసుల యజమానుడు వచ్చి లెక్క చూచుకొనెను" (19 వ.). ఇద్దరు దీవించబడ్డారు (21, 23 వచ.), ఒకడు శపింపబడ్డాడు (26–30 వచ.). "గృహనిర్వాహకులలో ప్రతివాడును నమ్మకమైనవాడైయుండుట అవశ్యము" అని పౌలు వ్రాశాడు (1 కొరింథీ. 4:2). మనలో ప్రతిఒక్కడు తనకు అప్పగింపబడిన కాలానికి లెక్కచెప్పవలసినదిగా ఒక దినాన మనం పిలువబడతాం.

సంఘనాయకులు తమ సమయాన్ని వినియోగించడంతో యిది ఎలా తెలియబడుతుంది? తన సమయమంతటిని తాను ఎలా ఉపయోగిస్తున్నాడో అక్కర కలిగియుంటాడు. తాను జరిగించే ప్రతి దానిని గూర్చి, "ఇది కాలాన్ని వ్యర్థం చేయడమగుతుందా?" అని అడుగుతూ ఉంటాడు. ఇది అలాగైయున్నట్టయితే అతడు తన సమయాన్ని మాత్రమే వ్యర్థం చేయడంలేదు సుమీ; అతడు ప్రభువు సమయాన్నే వ్యర్థం చేసినవాడైయుంటాడు.

## మొదటి ప్రాధాన్యతలు

సంఘ నాయకుల యొక్క కార్యకలాపాలు దేవునిపై కేంద్రీకరించబడాలి. దేవుని ప్రధానంగా ఉంచాలని ప్రభువైన యేసు తెలియజేశారు (మత్తయి 6:33; లూకా 10:42). మొదటి ప్రాధాన్యతలు ప్రాముఖ్యమైనవి ఎందుకంటే, తరచుగా నిర్ణయాలనేవి ఒక మంచి ఒక చెడ్డవాటి మధ్యకాక, రెండూ మంచి వాటిమధ్యనే జరుగుతాయి. ఏ కార్యక్రమం ఎక్కువ ప్రధానమయ్యిందో, ఎక్కువ ఒత్తిడి చేస్తుందో, ప్రస్తుతం ఏమి చేయవలసి ఉందో నాయకులు నిర్ణయించాలి.

సంఘ నాయకులకుండే మొదటి ప్రాధాన్యతలలో కొన్ని ఏవి? తప్పకుండా, తన మొదటి ప్రాధాన్యత దేవునితో తన వ్యక్తిగతమైన సంబంధం. దాన్ని దాటిన తరువాత, తన ప్రాధాన్యత తన కుటుంబం. "సమాజమంతటికి బాప్తిస్మమిచ్చియు తన భార్య పిల్లలను పోగొట్టుకొన్నవానికి ఏమి ప్రయోజనం?" (వృద్ధులైనవారు పెద్దలుగా పనిచేయడంలో ఉండే ఒక లాభమేమంటే, తమ కుటుంబాలకు ఎక్కువ శ్రద్ధచూపనవసరముండదు. అలా అని, వృద్ధులైనవారు తమ కుటుంబాలను అశ్రద్ధచేయమని దాని భావం కాదు.) తన పనికి అతడు ప్రాముఖ్యత నియ్యవలసియుండవచ్చు. సంఘపెద్ద తన కుటుంబపోషణకు ఉద్యోగం చేయడం దేవుని పని చేయడమే ఔతుంది. (ఇక్కడ పని విరమణ చేసిన వృద్ధుడు, సంఘ పెద్దగా పనిచేయడంలో

లాభముండవచ్చు.) అతని మొదటి ప్రాధాన్యతలలో అతని ఆరోగ్యము తన దేహసంబంధమైన మానసిక సంబంధమైన ఆరోగ్యం కూడా. ఈ సందర్భంగా దిన చర్యగా అతడు దేహసంబంధమైన పనులలో వినోద కాలక్షేపాలలోను గడపవలసిన అవసరం ఉండియుండవచ్చు. అయినా, సంఘానికి అతడు మొదటి ప్రాధాన్యతనిస్తూ ఉండాలి. సరిగా చేయబడే సంఘం యొక్క ఏ పరిచర్యకైనా, సమయం అవసరం, పరిచర్యకు సంఘ నాయకుడు సమయం యివ్వలేని పక్షంలో, అతడు నాయకత్వాన్ని మానుకోవాలి.

ఒక ప్రత్యేకమైన సంఘటనలో ఏది మొదటి ప్రాధాన్యతను తీసికొంటుందో తీర్మానించడానికి గాను, ఏది సరియైనదో, ప్రభువు ఏది కోరుతున్నట్టు అతడు నమ్ముతున్నాడో గమనించాలేగాని, తన సొంతకోర్కెలను అతడు వెంటాడడం కానేకాదు.

### ప్రజలు

ప్రజలు చాలా ప్రాముఖ్యమైనవారు! సంఘనాయకులకు సలహాలివ్వడంలో "టైమ్ మేనేజ్ మెంట్" నిపుణులు ఎల్లవేళ్లలా శ్రేష్ఠమైనవారుగా భావించనవసరంలేదు. వారు ఒత్తి పలికేది "పని ఎలాగో జరిగించాలనేది" కావచ్చు. సంఘనాయకులకు ప్రజలే పని! సంఘనాయకుల దినంలో ఆటంకంగా కన్పించేదే, తన పనిని సాధించడానికి గొప్ప అవకాశమైయుండవచ్చు: ఎవరో ఒకని రక్షణలోనికి నడిపించడం, "కృపయందు జ్ఞానమందు" మరియొకని పెంపారేలా సహాయపడడం కావచ్చు (2 పేతురు 3:18).[1] అలాటి అంతరాయాన్ని నిర్వహించడంలో, "ఇప్పుడు నేను చాలా బిజీగా ఉన్నాను, తరువాత రండి" అంటే ఆ సదవకాశాన్ని పోగొట్టుకున్నట్టే ఔతుంది.

### త్యాగం

సిలువయొక్క సందేశం సుఖానుభవమునో, తన్నుతాను పెంచుకొనడాన్నోకాక, తన్నుతాను ఉపేక్షించుకొనడాన్ని బోధిస్తుంది (మత్తయి 16:24-26). సంఘనాయకులు సంఘాలను పెంపొందింపజేయాలంటే, అలా ఉండమని ప్రభువైనయేసు కోరారు గనుక, ఆత్మ త్యాగం చేసికొనే విషయంలో వారు మాదురులైయుండాలి. దాని అర్థమేమంటే, సంఘంకొరకు దేన్ని జరిగించాలో దాని చేయడం కొరకు కొన్నిసార్లు సంఘనాయకులు తమ వ్యక్తిగతమైన ఇష్టాలను వదులుకోవలసివస్తుంది. సంతోషానికి సూత్రం - ప్రభువైన యేసు మొదట, యితరులు రెండు, నీవు మూడు - అనేది నాయకులు తమ సమయానికి వర్తింపజేయవచ్చు. ఒకటి మాత్రం నిశ్చయం: పెద్దగా సమయాన్ని గడపడానికి ఒక వ్యక్తి యిష్టపడకపోయినా, లేక అతని కుటుంబం యిష్టపడకపోయినా, సంఘంలో పెద్దగా అతని నియమించ కూడదు.

## మేనేజ్‌మెంట్ చేయడంలో నేర్పు

సంఘనాయకుడు "ఎక్కువ సమయాన్ని సద్వినియోగం చేసికొనేది ఎలా?" ఈ ప్రశ్నకు జవాబుగా టైమ్ మేనేజ్‌మెంట్ నిపుణులు పలు విధాలైన గైడ్‌లైన్సును తయారుచేశారు. సమయాన్ని ఎలా మేనేజ్ చేయాలనే దానిపై రీడర్స్ డైజెస్ట్[2] అనే మాసపత్రికలో ఈ క్రింద

తెలుపబడిన పది సలహాలు చెప్పబడ్డాయి.

1. *నీ దినాన్ని ప్లాన్ చేయ్:* "ఉపాయం పన్నడంలో మనం ఎంత ఎక్కువ సమయాన్ని గడిపితే, మొత్తంమీద దానికొరకు అంత తక్కువ సమయం పడుతుంది." "చేసే వాటి" పట్టికను వేసికోమని కొందరు చెప్పుతారు – నీవు చేయకోరిన లేక చేయవలసిన వన్నీ ఒక లిస్టువేసికో – ప్రాముఖ్యతలలో క్రమంగా వాటిని వ్రాసికో (ఉదాహరణకు, (1) అతి ప్రాముఖ్యమైన వాటి కొరకు, (2) ఎక్కువ ప్రాముఖ్యమైన వాటికొరకు, (3) ప్రాముఖ్యమైన వాటికొరకు, (4) అంత ప్రాముఖ్యంకానివాటి కొరకు అని గుర్తించు). అప్పుడు అతి ప్రాముఖ్యమైనవాటితో ప్రారంభించు. ఆ రోజులలో చేయవలసినదంతా చేయలేకపోతే, కనీసం నీవు చేయగలిగింది అతి ప్రాముఖ్య మైనదైయుంటుంది.

2. *సమీపంగా ఉన్న పనిమీద దృష్టి నిలుపు:* "పూర్ణమైన ఎదిరింపును కొన్ని సమస్యలు మాత్రమే ఆపగలవు."

3. *విరామాలు తీసుకొంటూ ఉండు:* "ఎందుకంటే దీర్ఘ సమయాలు విరామంలేకుండ పని చేయడం సమయాన్ని ఫలభరితంగా వినియోగించడం కాదు."

4. *చిందరవందర చేయడాన్ని మాను:* "చిందరవందర చేయడంవల్ల నిలిపే దృష్టి దెబ్బతింటుంది." నీ మేజాబల్ల చిందరవందగా ఉన్నప్పుడు, దాన్ని క్రమంగా పెట్టు; నిజంగా ప్రాముఖ్యమైన వస్తువుల మీదనే నిగా పెట్టు, తక్కినవాటిని కంటికి కనబడకుండా దూరంగా ఉంచు.

5. *పరిపూర్ణుడవనే భావానికి రాకు:* "శ్రేష్ఠమైన దానికి ప్రాకులాడడానికిని, పరిపూర్ణతకు ప్రాకులాడడానికి మధ్య వ్యత్యాసముంది. మొదటిది సాధింపగలది, సంతోషపెట్టునది, ఆరోగ్యదాయకమైనది. రెండవది తరచుగా సాధింపలేనిది, కలతపరచునది, బాధ కలిగించేది."

6. *''లేదు" అని చెప్పడానికి భయపడకు:* "నీ లక్ష్యాలకు సరిపోని ఏ మనవినైనా నేర్పుగాను స్థిరంగాను కాదనడానికి నేర్చుకోవాలి." క్రైస్తవులుగా ఈ సలహాలను మనం కొంత జాగ్రత్తతో స్వీకరించాలి. ప్రభువైన క్రీస్తు యొక్క కార్యాలకు ముందుకు వెళ్లడానికి పనికిరాని కార్యాల విషయంలో పరిస్థితులను బట్టి "కాదు" అని చెప్పవచ్చుననే దానితో మనం ఏకీభవింపవచ్చు. మన స్వంత లక్ష్యాలనే దృష్టిలో ఉంచుకోకూడదు. క్రీస్తుప్రభువు యొక్క ఆయన సంఘంయొక్క మంచిని కూడా ఆలోచించవలసి యుంటుంది.

7. *జాగుచేయకు:* "జాగులు చేయడమనేది సాధారణంగా లోతుగా నాటుకుపోయిన అలవాటైయుంటుంది." అయితే మనం మన అలవాట్లను మార్చుకోవచ్చు. మిచిగన్ క్రిష్టియన్ కాలేజీ వద్ద జూలై 9, 1981న టైమ్ మేనేజ్‌మెంట్ సెమినార్‌లో, "జయించడానికి చిట్కాలు" అనే అంశం మీద ప్రసంగీకుడు ఈ క్రింది విషయాలను తెలిపాడు:

> *ముక్కలు తుంపులు మార్గం.* నీకు కొద్ది క్షణాలున్నప్పుడు పెద్ద పనిలో ఒక చిన్న ముక్కను కొరుక్కో ("By the inch it's a cinch").
>
> *బేలెన్సు షీట్ మార్గం.* పేపరు ఒక వైపు పనిని మానివేయడంవలన కలిగే లాభాలు మరోవైపు ఆ పని జరిగించినందువలన కలిగే లాభాలు వ్రాయుము.

తెప్పమీద స్వారీ చేయ్. పని అయ్యేవరకు దాని మీదనే ఉండు. అది యిప్పుడే జరిగించు అంటే, దాన్ని గూర్చి నీవు ఆలోచించే క్షణంలోనే.

దానికి పది యివ్వు. దానిమీద పని చేయడానికి పదినిమిషాలు వ్యవధినిమ్ము. ఆ సమయం ముగిసిన వెంటనే దానిమీద పదినిమిషాలపాటు పని చేస్తావా లేదా అనే దాని గూర్చి నిర్ణయంతీసికో.

నీకు నీవే బహుమతి నిచ్చుకో.

జతగాడిని తెచ్చుకో, ఏదోయొకదాన్ని చేయబోతున్నానని నీవు వానికి చెప్పు. ఇంకొకరికి తన్నుతాను అప్పగించుకొన్నందున, తనకు తాను మృతుడౌతాడు.

కాల క్రమ పట్టీ బాగు చేయడంలో ఒక కారణం నీ రోజులోనికి నీ పనిని కాలక్రమ పట్టీలోనికి తెచ్చుకోలేదు.

"నీ వ్యక్తిత్వం కానట్టుండు." నీవు మరొకడవైనట్టునటించు; అమోఘమైన వాడవై యున్నట్టు నిన్ను నీవు భావించుకో

నీ పరిసరాన్ని చూడు. మేజాబల్ల ఎలా కన్పిస్తుంది? టి.వి. ఎక్కడ ఉంది?

8. *తీవ్రమైన శస్త్రచికిత్సను వర్తింపజేయుము:* "సమయాన్ని వ్యర్థంచేసే పనులు కేన్సర్ లాంటివి ...దానికి చికిత్స తీవ్రమైన కత్తిరింపే." మన కాల నిర్ణయ పట్టికలోనుండి ఒకసారి జరిగే వ్యర్థమైన పని సాధ్యమైనట్లయితే మనందరం విడిచే మొత్తం ఎంతౌతుంది? మన టి.వి.ని ఏదో ఒక ప్రత్యేకమైన రాత్రులకు లేక ప్రత్యేకమైన సందర్భాలకు తప్ప మిగిలిన సమయానికి దాన్ని కట్‌చేసినట్టయితే, మనం యింతటిపనిని చేయగలిగి యుంటాం.

9. *పనిని అప్పగించడం.* నిర్గమ. 18లో మోషే యిత్రోల ఉదాహరణను ఉపయోగించి, దీవెన అనే తలరాతక్రింద, అతడు ఒక హెచ్చరికను చేర్చాడు: "నీవు గాని యింకా యితరులు ఎవరేగాని చేయనిష్టపడని పనిని క్రిందనున్న వారికి యివ్వడం పనిని అప్పగించడం అనరు, పనిని విధించడం అంటారు."

10. *లోలుడవై యుండకు:* అత్యధికంగా పని చేయకుండేలా హెచ్చరిక దీవెనలో యివ్వబడింది. ఆ అంశం మీద అతడు యిలా చెప్పాడు:

> పనికి లోలుడయ్యాడనడానికి గుర్తులలో సెలవు తీసికొనడానికి నిరాకరించడం, వారానికి చివరిలోకూడా ఆఫీసును నీ కండ్లముందు లేకుండేలా విడువలేని స్థితి, ఉబ్బెత్తుగా నున్న బ్రీఫ్‌కేస్ ఉంచుకొని, భార్య, కుమారుడు లేక కుమార్తె ప్రాక్టికల్‌గా పరాయివారన్నట్టు గడపడం.
>
> ... మధ్యరాత్రివరకు నీవు చేసే పని నీ ఆరోగ్యం మీద దెబ్బ తీస్తుందేమో నిన్ను నీవే అడుక్కో. మొదటి ప్రాముఖ్యతలలో నీ కుటుంబం ఎక్కడికి వస్తుందో, నీ బిడ్డలకు నీ భార్యకు నిన్ను నీవు ఎంతగా యిచ్చుకొంటున్నావో, వారికొరకే త్యాగం చేస్తున్నట్టు నటించుతూ నిన్ను నీవే మోసం చేసికొంటున్నావేమో.

## ఆచరణలోని సలహాలు

ఇచ్చిన గైడ్ లైన్సుతోపాటు, సంఘాన్ని నడిపించే వారికి ఈ క్రింది ఆచరణలోని సలహాలు ప్రయోజనకరమైనవై యుండవచ్చు.

1. *ఒక్కసారి ఒక దానికంటే ఎక్కువ పనులు చేయుము:* "ఏకాగ్రత" అనే సూత్రాన్ని యిది ఖండించేదిగా గోచరించినా, కొన్ని సార్లు ఒక దానికంటే ఎక్కువ పనులు ఒక్కోసారి చేసేదానికి వీలుంటుంది. సమయం మాత్రమే ఫలవంతంగా వినియోగించే వీలుంటుంది. ఉదాహరణకు, వేచియుండే లేక ప్రయాణం చేసే సమయాన్ని బైబిలు చదవడానికి ఉపయోగించవచ్చు, వగైరాలు ఆరాధన అనంతరం పెద్దలమీటింగుకుగాని, సహవాస భోజనానికిగాని అనుకూలం చేసికోవచ్చు. ఆరాధన కార్యక్రమానికి ముందు వెనుకల సభ్యులు పెద్దలతో మాట్లాడడానికి అవకాశముంటుంది అని ప్రకటన చేయవచ్చు.

కార్యక్రమాలను జతచేయడం వలన, సభ్యులను దర్శించి సంబంధాలను పెంచు కునేటప్పుడు, యితరమైన వాటిని సహా అనుభవించవచ్చు. ఉదాహరణకు, వినోద కార్యక్రమానికి వెళ్లేటప్పుడు దేహానికి మనస్సుకు సంబంధించిన ఆరోగ్యానికి వినోద కార్యక్రమం ప్రాముఖ్యమే అలా వెళ్లడాన్ని అభినందించే ఎవరినో ఒకరిని ఆహ్వానించవచ్చు. కుటుంబానికి సంబంధించిన కార్యకలాపాలకు, ఆయా సమయాల్లో యితరులను రమ్మని ఆహ్వానించు. కుటుంబ భోజనానికి యితరులను ఆహ్వానించవచ్చు. లేదా వీలుంటే, భోజనం చేయడానికి తీసికొని వెళ్లవచ్చు.

2. *వ్యక్తిగతమైన కాంటాక్ట్స్ చేస్తూ సమయాన్ని సద్వినియోగం చేసికో:* కాపరిగా పనిచేయాలనే ఆత్మసంబంధమైన నాయకుడుగా వ్యక్తిగతమైన సభ్యులకు వ్యక్తిగతమైన శ్రద్ధను యివ్వాలి. లేఖనానుసారమైన కాపరిగా ఉంచికూడా మందని పైపైనే విచారణచేసే అవకాశముంది. నిజమైన కాపరి "తన గొర్రెలను పేరుపెట్టి పిలుస్తాడు" (యోహాను 10:3). ఒక వేళ స్థానిక సంఘం చిన్నదైనా, ఇది సమయాన్ని తినివేసే విధానమే, పెద్దదైతే యికను చెప్పనవసరమే లేదు. ప్రతి సభ్యునితో వ్యక్తిగతమైన సంబంధాన్ని నెలకొనడానికి సమయాన్ని కనుగొనడం చాలకష్టం, ప్రత్యేకించి అటువంటి సంబంధం కొరకు వారి యిండ్లను దర్శించడం అవసరమని భావింపబడినప్పుడు, అది మరీకష్టం. ప్రతి వ్యక్తిగతమైన సంబంధం కలిగించుకొనడంలో సమయాన్ని సద్వినియోగం చేసికొనే మార్గాలున్నాయి.

సమయాలు ముందుగా నిర్ణయించుకొంటే, దర్శించేటప్పుడు జనులు యింటివద్ద దొరుకుతారు. ఒకరి యింటికి వెళ్లడానికి 30 నిమిషాలు ఖర్చుచేసి వెళ్లిన తరువాత, యింటివద్ద వారు లేరని కనుగొనడంకంటే కలవరపరచేది కాలవ్యయం చేసేది మరొకటి ఉండదు.[3] దర్శింపబడేవారు యింటివద్ద కాచుకొనియుండి విజిట్‌ను ఆహ్వానించడం పరిష్కారంగా ఉండేలా చూడాలి.

విజిట్‌చేసేలా యితరులను ఆహ్వానించి వ్యక్తిగతమైన బాంధవ్యాన్ని స్థిరపరచుకో. ఆదివారం మధ్యాహ్నం భోజనానికో, శుక్రవారం రాత్రి బయటవంటకానికో, ఆదివారం రాత్రి ఆరాధనా కార్యక్రమానికో, భక్తికూడికకో ప్రజలను ఆహ్వానించవచ్చు. సంఘనాయకులు తమ యిండ్లను అలా ఉపయోగించడానికి కారణం పెద్దలు అతిథి ప్రియులైయుండడమే (1 తిమోతి 3:2).

వ్యక్తిగతమైన విజిట్స్‌తో జరిగే పనులు టెలిఫోనును లేక యితర మైల్ సదుపాయాలను ఉపయోగించడం ద్వారానో, లేక ఉత్తరాలద్వారానో, జరిగించవచ్చు. వ్యక్తిగతమైన విజిట్లవలెనే ఈలాటి కాంటాక్టు కూడా అభినందింపబడవచ్చు.

3. *అలా జరిగించేలా యితరులను కూడా ప్రోత్సహించు:* "జార్జిని అది చేయ నిమ్ము" అనే సలహాలు కొన్ని సార్లు మంచివైయుంటాయి. అందులో మామూలుగా జరిగించే పనులు

సంఘనాయకులు యితరుల చేత చేయిస్తారు. "క్రొత్తనిబంధనలో వారికి విధింపబడిన నిర్దిష్టమైన పాత్రను నిర్వహించడంలో తప్ప, సంఘనాయకులు చేసే ప్రతి పనిని యితరులు చేసేలా వారిని ప్రోత్సహించాలి." ఎంతవరకు చేతనైతే అంతవరకు పనులను యితరులకు అప్పగించాలి. ఇతరులు బిల్డింగ్ పనిని చూడగలరు, హాజరైన వారిని లెక్కించి రికార్డు చేయగలరు, పుస్తకాలను కీప్ చేస్తూ, బిల్స్‌ను పే చేయగలరు బైబిలు స్కూలును సూపర్‌వైజ్ చేయగలరు, వగైరాలు. సంఘానికి సెక్రటరీ ఉండడం లాభదాయకమై యుంటుంది. సెక్రటరీని సంఘానికి నిర్ణయాలు చేయుమని అడుగకుండ ఉంచేంత వరకు, సంఘనాయకుల భుజాలమీద ఉన్న భారంలో భాగాన్ని అతడు తగ్గిస్తాడు.

4. *నీ పరిచర్యను తుదముట్టించు:* సంఘనాయకత్వం యొక్క పరిచర్యను నెరవేర్చ డానికిగాను నాయకులు తమ బలాన్ని కేంద్రీకృతం చేయాలి. సంఘంలోని మితిమించిన పనులలో పెద్దలు నిమగ్నులైయుంటే, పెద్దలుగా వారు చేయవలసిన పనిని చేయడానికి వారికి తక్కిన సమయం మిగిలిపోతుంది. దీని అర్థం ఏమి కావచ్చునంటే, ఉదాహరణకు, కొన్ని కార్యకలాపాలకు (ఉదాహరణకు, బస్ ప్రోగ్రాం). ఆ ప్రయాసల్లో పని చేయడానికి కాలం గడపకుండగనే, వాటికి సపోర్టు నివ్వడం. సంఘంలోని ప్రతి పనికి ప్రతిఒక్కరు పాలుపొందనేరరు, పాలు పొందకూడదు అనే విషయాన్ని బోధించాలి – స్థానిక సంఘనాయకులతో సహా – ఎందువలనంటే, మనకు వెవ్వేరైన తలాంతులుంటాయి; ఆయా పరిచర్యలలో ఏ తలాంతులు సూట్ అవుతాయో ఆ తలాంతులను ఆ పరిచర్యలలో వినియోగించాలి.

## ముగింపు

Benjamin Franklin యిలా అన్నాడు, "నీవు జీవితాన్ని ప్రేమిస్తావా? అప్పుడు సమయాన్ని వ్యర్థం చేయకు, ఎందుకంటే, జీవితమనేది ఆ పదార్థంతోనే చేయబడింది." సంఘ నాయకులకు అది మంచి సలహా. తమ సొంత పరిచర్యలో అంగీకారయోగ్యంగా సేవచేయడానికని జాగులు చేసే సమస్యను జయించడానికి, ప్రతిదినము దేవుని సేవలో జ్ఞానయుక్తంగా వినియోగించడానికి వారి దృష్టి దానిపై కేంద్రీకరించాలి. అలా జరిగించితే, క్రీస్తుప్రభువు కొరకు వారు ఎంతగా సాధించగలరో వారు ఆశ్చర్యపడవచ్చు.

---
సూచనలు

[1]తమ పిల్లలను తల్లులు ప్రభువైన యేసునొద్దకు తీసికొనివచ్చినప్పుడు ఆయన ప్రతిచర్యను ఆలోచించు, ప్రభువునకు అంతరాయం కలిగించినట్టు ఆ తల్లులను అపొస్తలులు గద్దించారు (మార్కు 10:13–16). [2]Edwin C. Bliss, "Ten Tips to Help You Manage Your Time," *Reader's Digest* 110 (April 1977): 185-90. [3]కొన్నిసార్లు ఒక వ్యక్తి యొక్క యింటిని కనుగొనడం కష్టతరమైయుండవచ్చు. అనేక విజిట్లు రాత్రిపూట జరిగించేవి గాన, వీధి గుర్తులు, నంబర్లు రాత్రుల్లో కనుగొనడం కష్టమౌతుంది. మంచి పటాలు, మంచి డైరెక్షన్ దర్శించే సమయాన్ని సేవ్ చేసికోవచ్చు.